సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన

అసంతృప్తి

- నియోజకవర్గ సమన్వయకర్తల మార్పుతో మారిన పరిస్థితులు
- వైసిపి కార్యకర్తల్లో వ్యక్తమవుతున్న ఆందోళన

వైసిపిలో నియోజకవర్గ సమన్వయకర్తల మార్పుతో పరిస్థితుల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. కార్యకర్తలు, పార్టీ శ్రేణుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొండిచేయి దక్కిన అభ్యర్థుల్లో అసంతృప్తి నెలకొంది...

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసిపిలో పలు మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నియోజక వర్గ సమన్వయ కర్తలను మార్పు చేశారు. రెండో జాబితాలో ఒక ఎమ్మెల్యే స్థానంలో, మూడో జాబితాలో ఒక ఎంపీ, రెండు ఎమ్మెల్యే స్థానాల్లో మార్పులు చేశారు. రెండో జాబితాలో ఎమ్మిగనూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి మొండి చేయి చూపి ఆ స్థానంలో నియోజకవర్గ సమన్వయ కర్తగా మాచాని వెంకటేష్‌ను నియమించారు. ఎర్రకోట చెన్నకేశవరెడ్డి అనుచరుల్లో అసంతృప్తి నెలకొంది. ఇతరులకు సీటు కేటాయిస్తే సహకరించే ప్రసక్తే లేదని చెన్నకేశవరెడ్డి తెగేసి చెప్పినట్లు తెలిసింది. ఆయన అనుచరుల్లోనూ అదే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సీనియర్ నేతను కాదని, కొత్త వారికి అవకాశం ఇవ్వడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. రెండో జాబితాలో కర్నూలు ఎంపీ అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌ను నియమించారు. జాబితా ప్రకటనకు ముందు రోజే కర్నూలు ఎంపీ సంజీవ్ కుమార్ ఎంపీ పదవికి, వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీసీలకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని విమర్శలు గుప్పించారు. మరో వైపు తనకు ఎమ్మెల్యేగా కాకుండా ఎంపీగా అవకాశం ఇవ్వడంపైనా గుమ్మనూరు జయరామ్ అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. కొందరు కార్యకర్తలు తనను కలిసిన నేపథ్యంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంపీ పదవిని జేబులో పెట్టుకుని వచ్చానని, కార్యకర్తల అభీష్టం మేరకే నడుచుకుంటానని వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం ఉందని, అప్పటికి అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోలేదని సూచన ప్రాయంగా చెప్పారు. ఆయనకు ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో నియోజకవర్గ కార్యకర్తల్లో ఆందోళన నెలకొన్నట్లు తెలిసింది. మరో వైపు ఆలూరు నియోజకవర్గం నుంచి టిక్కెట్ ఆశించిన కప్పట్రాళ్ల బొజ్జమ్మకు నిరాశే మిగిలింది. వైసిపి ఆలూరు సమన్వయకర్తగా చిప్పగిరి జడ్‌పిటిసి బుసినే విరుపాక్షిని నియమించటంతో బొజ్జమ్మ అనుచరుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా సిట్టింగ్ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను కాదని ఆయన స్థానంలో సమన్వయకర్తగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను నియమించారు. నియోజకవర్గ కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నట్లు సమాచారం. స్థానికులకు కాదని, బయటి వ్యక్తులకు టిక్కెట్ ఎలా ఇస్తారని పలువురు కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. బయటి వ్యక్తులకు తాము సహకరించమని కొందరు కింది స్థాయి నాయకులు చెబుతున్నట్లు తెలిసింది. ఇలా వైసిపిలో నియోజకవర్గ సమన్వయకర్తల మార్పుతో కింది స్థాయిలో పరిస్థితులు మారిపోయాయి.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 27వ తేదిలోపు పూర్తి స్థాయిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27 వ తేదీ లోపు అన్ని పోలింగ్ స్టేషన్లో ర్యాంప్, రన్నింగ్ వాటర్, పవర్ సాకెట్/ట్యూబ్‌లైట్‌లు, విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కల్పిస్తామన్నారు. సాధారణ ఎన్నికలకు సంబంధించి రాయల సీమ యూనివర్సిటీ లో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ రూమ్స్, డిస్పాచ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వీప్ కార్యకలాపాలలో భాగంగా ప్రజలకు ఇవిఎంల వినియోగంపై విస్తృత అవగాహన కల్పిస్తామన్నారు. జరుగుతుందన్నారు. డిఆర్ఒ నాగేశ్వరరావు, వైసిపి జనరల్ సెక్రెటరీ కె.పుల్లారెడ్డి, ఎస్.రాజేష్‌బాబు, టిడిపి జనరల్ సెక్రెటరీ ఎల్‌వి.ప్రసాద్, బిజెపి స్టేట్ ఎలక్షన్ సెల్ ప్రతినిధి సాయి ప్రదీప్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాత్ర పోషిస్తున్న ప్రజాశక్తి

- రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-డోన్

పత్రికా రంగంలో ప్రజాశక్తి నిష్పక్షపాత, నిక్కచ్చిగా వార్తలు ప్రచురిస్తుందని ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం డోన్‌లో మంత్రి కార్యాలయంలో ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను, డైరీని ఆర్థికమంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజల పక్షాన సరయిన విశ్లేషణలను, వాస్తవాలను ప్రచురిస్తుందన్నారు. ఇలాంటి పత్రికలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పత్రికలు కాపాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, డోన్ ప్రజాశక్తి విలేకరి దార గోపికృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

గడ్డి తింటూ క్లాప్ డ్రైవర్ల నిరసన

32వ రోజుకు సమ్మె

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ క్లాప్ డ్రైవర్లు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట క్లాప్ డ్రైవర్లు గడ్డి తింటూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ సిటీ సిఐటియు నగర నాయకులు డి.కుమార్ అధ్యక్షత వహించారు. 32వ రోజు సమ్మెనుద్దేశించి సిఐటియు నగర అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయ్ కార్మికులను ఉద్దేశించిమాట్లాడారు. కార్మికులు గత 32 రోజులుగా పెండింగ్‌లో ఉన్న12 నెలల జీతాలు ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, పని భద్రత, వీక్లీ ఆఫ్ లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కర్నూల్ నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి గుట్టలుగా దర్శనమిస్తుందని, గాలికి చెత్తంతా డ్రైనేజీకాలువలో పడిముగిగిపోయి దుర్గంధ వాసనతో దోమలకు నిలయాలుగా మారిందన్నారు. విష జ్వరాల బారిన ప్రజలు పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని అధికారాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి నగరాన్ని చెత్త మయంగా కాకుండా స్వచ్ఛ నగరంగా చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు క్లాప్ డ్రైవర్ యూనియన్ నాయకులు రఘుశేఖర్, నరేష్ నవీన్, బాబ్జి, పరమేష్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గడ్డి తింటూ నిరసన తెలుపుతున్న క్లాప్ డ్రైవర్లు

అంగన్వాడీల సంతకాల సేకరణ

- 37వ రోజూ సమ్మె

- కోటి సంతకాల సేకరణను పారంభించిన డాక్టర్ శంకర్ శర్మ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

అంగన్వాడీల సమ్మె 37వ రోజుకు చేరింది. కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ కోటి సంతకాల సేకరణలో భాగంగా బ్యానర్ పై మొదటి సంతకం చేసి అంగన్వాడీలకు మద్దతు తెలిపారు. అంగన్వాడీలు కోరుతున్న కోర్కెలు న్యాయమైనవని ప్రభుత్వం పట్టుదలకు పోకుండా వేతనాలు పెంచి సమ్మెను పరిష్కరింప చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాయంత్రం మూడు గంటలకు అంగన్వాడీలు కర్నూలు ప్రాజెక్ట్ సంబంధించిన సెక్టార్లు టీచర్లు ఆయాలు తమ నివాసాలకు గోడలకు అతికించిన షోకాజ్ నోటీసులకు బదులిస్తూ సంజాయిసి పత్రాలను కర్నూలు అర్బన్ సిడిపిఒ ఆఫీస్‌కు ప్రదర్శనగా వెళ్లి అందజేశారు. అంగన్వాడీ టీచర్లు దీక్ష శిబిరం నుంచి మిలటరీ క్యాంటీన్ వద్దగల సిడిపిఒ ఆఫీస్ వరకు ప్రదర్శనగా వెళ్లి అర్బన్ సిడిపిఒకు షో కాజ్ నోటీసులకు సంజాయిషీ పత్రాలను అందజేశారు. వివరణ ఇచ్చినట్టు కౌంటర్ సంతకాలు చేయించుకున్నారు. అంగన్వాడీ టీచర్లను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పిఎస్ రాధాకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప మాట్లాడుతూ ప్రభుత్వానికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా సంజాయిసి పత్రాలు ఇచ్చి ప్రభుత్వానికి బదులిచ్చారన్నారు. ఇక చట్టం తన పని తాను చూసుకుంటుందని, అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రభుత్వ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని,న్యాయం మన వైపు ఉందని మనం కోరుకున్న కోరికలు 100 శాతం న్యాయమైనవన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం నిరంకుశ వైఖరిని అసహించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నిరవధిక దీక్ష విజయవాడలో బుధవారం ప్రారంభమయిందన్నారు. ప్రభుత్వం తమ ప్రాణాలు బలి తీసుకున్నా బలి కావడానికి సిద్ధంగా ఉన్నామని దీక్షలో కూర్చున్న అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె మరింత ఉధతం చేస్తామని, ఇక డ్యూటీలకు ఎవరు హాజరుకామని దీక్ష శిబిరంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ దీక్షలకు సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా, నాయకులు కె. సుధాకరప్ప, ఎఐటియుసి నగర కార్యదర్శి జి.చంద్ర శేఖర్, నాయకులు రామాంజనేయులు, సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్ ,కె ప్రభాకర్, మారేళ్ల విజయ్ రామాంజనేయులు,మెహమూద్, ఎస్.మహమ్మద్ రఫీ, కె.రామకృష్ణ నాయకత్వం వహించారు.

మాట్లాడుతున్న డాక్టర్ శంకర్ శర్మ

ప్రదర్శన నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ఆర్‌యు విసిగా సుధీర్ ప్రేమ్ కుమార్

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్ : రాయలసీమ వర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా సుధీర్ ప్రేమ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. గతేడాది నవంబర్ నెలలో వైస్ ఛాన్సలర్ ఆనందరావు పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో ఉర్దూవర్సిటీ వైస్ ఛాన్సలర్ రెహమాన్ అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇప్పుడు పూర్తిస్థాయి విసి నియామకాన్ని చేపడుతూ ఉత్తర్వులను జారీ చేసింది. హైదరాబాదులోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సుధీర్ కుమార్ ఇక్కడ వైస్ ఛాన్సలర్‌గా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా ఆయన పని చేశారు.

యువజన శిబిరం విజయవంతం

- పాస్టర్ జాన్ మోజస్

ప్రజాశక్తి- కర్నూలు జిల్లాపరిషత్

యువత భావి తరాలకు మార్గదర్శకంగా నిలవాలని హెర్మోన్ క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ పాస్టర్, యూత్ ఎవాంజిలిస్టిక్ సోల్జర్స్ ఆఫ్ క్రిస్టియన్ అసెంబ్లీస్ (ఎస్కా) వ్యవస్థాపకులు డి.జాన్ మోజస్ అన్నారు. గత ఆదివారం నుంచి పెద్దపాడు సమీపంలోని రాజ్ పుష్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యువజన శిబిరం బుధవారం ముగిసింది. పాస్టర్ డి.జాన్ జాషువా ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి రాయలసీమ, ఆంధ్రతో పాటు తెలంగాణా, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల నుంచి యువత తరలి వచ్చారు. ఈశిబిరంలో పాస్టర్ జాన్ మోజస్‌తో పాటు ఉత్తరప్రదేశ్ నుంచి సామ్యూల్ థామస్, హైదరాబాద్ నుంచి డాక్టర్ చిన్నబాబు తదితరులు అనేక ఆధ్యాత్మిక అంశాలను యువతకు బోధించారు. కళ్యాణ్, జెసిల్, డాక్టర్ హడ్సన్, టోనీ, హని, అమూల్య, బ్లెస్సి, ఫ్లోరా మధురమైన గీతాలను ఆలపించారు. వారి గీతాలకు కీబోర్డ్స్ పై డాక్టర్ హడ్సన్, సామెల్, గిటార్ పై దానం, రిథమ్ ప్యాడ్స్ పై మోజస్, తబలా పై రవిబాబు అద్భుతమైన సంగీతం అందించారు. ఆర్గనైజర్లుగా పాస్టర్ రమేష్ బాబు, జాన్ జోనాథన్, జాన్ జడ్సన్ వ్యవహరించారు.

మాట్లాడుతున్న పాస్టర్ జాన్ మోజస్

గుంటూరుకారం సినిమాలో లెనిన్, మార్క్స్ పేర్లు తొలగించాలి

డైరెక్టర్ త్రివిక్రమ్ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : హీరో మహేష్ బాబు నటించిన గుంటూరుకారం సినిమాలో విలన్ సునీల్‌కు లెనిన్, జగపతిబాబుకు కారల్ మార్క్స్ పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు వెంకటేష్ టాకీస్ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాకు నగర అధ్యక్షులు బాబాయ్ అధ్యక్షత వహించారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్న మాట్లాడుతూ ప్రపంచ ప్రజలని మార్చిన కారల్ మార్క్స్ , మార్క్స్ సిద్ధాంతాన్ని అమలు చేసి కార్మికులతో పోరాడి రష్యాలో విప్లవం తెచ్చిన లెనిన్ మహనీయుల పేర్లు లాభాల కోసం రచయిత దర్శకులు త్రివిక్రమ్ గుంటూరు కారం మూవీలో విలన్లకు ఆ పేర్లు పెట్టారని అన్నారు. వెంటనే ఆపేర్లను తొలగించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సెన్సార్ బోర్డు దృష్టికి తీసుకెళ్లి అవసరమైతే త్రివిక్రమ్ ఇల్లును ముట్టడిస్తామనిహెచ్చరించారు.

జిజిహెచ్‌లో ఆరోగ్యశ్రీ సేవలు మరింత చేరువ

ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

మాట్లాడుతున్న సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలకు మరింత చేరువ చేద్దామని ఆసుపత్రి సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ వి.వెంకటరంగారెడ్డి అన్నారు. బుధవారం జిజిహెచ్‌లోని ధనవంత్రి హాల్లో ఆరోగ్యశ్రీ , ఈ హాస్పటల్ అన్ని విభాగాల హెచ్‌ఒడిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అడిషనల్ డిఎంఇ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకటరంగా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఆరోగ్యశ్రీ ప్రతి వారం ఇచ్చే టార్గెట్లను పూర్తిచేసి బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన పీడియాట్రిక్, గ్యాస్ట్రోఎంటరాలజీ , జనరల్ సర్జరీ ఆరోగ్యశ్రీ సేవలు చేసినందుకు ఆయా విభాగాల హెచ్‌ఒడిలను అభినందించారు. ఆరోగ్యశ్రీ ప్రీ ఆథరేషన్ రిజిస్ట్రేషన్ , అప్రూవ్ చేయడానికి గల తేడా ఎందుకు? అలాగే ప్రతి కేసు కూడా అప్రూవల్ అయ్యే విధంగా చూసుకోవాలని అనేదానిపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్‌లో పీడియాట్రిక్స్ , సైకియాట్రిక్ డిపార్టుమెంట్ బెస్ట్ పర్ఫామెన్స్ చేసినందుకు హెచ్‌ఒడిస్‌లను అభినందించారు. ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ ఇంప్లిమెంటేషన్ రేడియేషన్ ఆంకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, గైనిక్ విభాగాలలో మరింతగా ఇంప్లిమెంటేషన్ చేయాలని సంబంధిత హెచ్‌ఒడిలను ఆదేశించారు. ఆసుపత్రిలో త్వరలో సూపర్ స్పెషాలిటీ ఒపిలను ప్రతిరోజూ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల అడిషనల్ డిఎంఇ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సి. ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరిచరణ్, ఆసుపత్రి సి ఎస్ఆర్ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ హేమనళిని, హెచ్‌ఒడి డాక్టర్ శ్రీలక్ష్మి బాయ్, డాక్టర్ రాధరాణి, డాక్టర్ శ్రీనివాసులు, ఆర్ఎంఒ డాక్టర్ వెంకటరమణ, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల నగాంజన్, డాక్టర్ కిరణ్ కుమార్, ఆసుపత్రి ఎడి అనిల్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి- తుగ్గలి

తుగ్గలి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు గుర్తించాలని ఎంపిడిఒ సావిత్రి తెలిపారు. బుధవారం మండల పరిషత్తు సమావేశ భవనంలో ప్రజా ప్రతినిధులకు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు గ్రామాలలో మౌలిక వసతులను గుర్తించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ సావిత్రి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించాలని, వాటిని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేస్తే గ్రామాల్లోని సమస్యలన్నింటికి పరిష్కరించవచ్చన్నారు.

సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ఇఒఆర్‌డి గోపాల్,పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, కార్తీక్ రంగనాథ్, రామాంజనేయులు, శివ, వెంకటేష్ ,శ్రీనివాసులు, మనోహర్ పాల్గొన్నారు.

కేతవరంలో సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఓర్వకల్లు మండలం కేతవరం గ్రామంలో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగ రోజు కేతవరం గ్రామంలో సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో యువతకు వాలీబాల్, స్లో బైక్, కుండ కొట్టే ఆటలు, మహిళలకు, పిల్లలకు ముగ్గులు , మ్యూజిక్ చైర్స్ పోటీలను కేతవరం సిపిఎం శాఖ కార్యదర్శి జి.శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించారు. విజేతలకు బహుమతులు మహిళా సంఘం జిల్లా నాయకులు జి.ధనలక్ష్మి, శ్యామల, సిపిఎం మండల కార్యదర్శి బి.నాగన్న, కేతవరం సిపిఎం సీనియర్ నాయకులు బి.వెంకటేశ్వర్లు, జి.రంగస్వామి, టి.సూర్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు జి.కృష్ణ, మహిళా సంఘం నాయకులు ఓబులమ్మ, లక్ష్మీ నాయక్ లు అందజేశారు. ఐద్వా జిల్లా నాయకులు జి.ధనలక్ష్మి, శ్యామల, సిపిఎం మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ పల్లె సీమలో పండుగల సందర్భంగా పాత కాలంనాటి సందడి లేదని, ఇళ్ళల్లో వంటలు చేసుకుని తిని టీవీలో సెల్ ఫోన్లలో నిమగ్నం అయిపోతున్నారని. దీనివల్ల ప్రజలు ఒకరికొకరు సంబంధం లేకుండా ఎవరికి వారుగా జీవిస్తున్నారని అన్నారు. ప్రజలందరినీ ఒక చోటికి చేర్చి కులమతాలకతీతంగా ఈ ఆటల పోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని వారన్నారు. కేతవరం గ్రామంలో గత 40 సంవత్సరాల నుండి సిపిఎం ఆధ్వర్యంలో భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి పేద వ్యవసాయ కార్మికులకు భూ పంపిణీ చేశారని వాటితో పాటు గ్రామంలో కార్మికులకు సొసైటీని ఏర్పాటు చేసి ఉపాధి కల్పించారని కొనియాడారు. పార్టీ సభ్యులు, మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ధనలక్ష్మి

నేడు టి.నరసింహయ్య 5వ వర్థంతి సభ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సిపిఎం కర్నూలు జిల్లా ఉద్యమ నిర్మాత టి.నరసింహయ్య 5వ వర్ధంతి సభ నిర్వహిస్తున్నామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గౌస్ దేశాయ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం -మతం - ప్రభుత్వ పాత్ర' అంశంపై సదస్సును 18న సాయంత్రం ఐదు గంటలకు సి.క్యాంప్ లోని లలిత కళా సమితిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు టి.నరసింహయ్య తనయుడు తెలకపల్లి రవి హాజరవుతున్నారని తెలిపారు. సిపిఎం కార్యకర్తలు, నరసింహయ్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డిగా గోపాల్

ప్రజాశక్తి-తుగ్గలి : తుగ్గలి మండల ఇన్చార్జి గ్రామీణ అభివద్ధి విస్తరణ అధికారిగా గోపాల్ ను నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇఒఆర్‌డి గా పనిచేస్తున్న వీర్రాజుకు ఎంపిడిఒగా ప్రమోషన్ రావడంతో కొంతకాలం తిరుపాల్ యాదవ్ ఇన్‌ఛార్జి ఇఒఆర్‌డిగా పనిచేశారు. ప్రస్తుతం ఆయన ఎంపిడిఒ వివిధ కారణాలతో కౌతాళంకు బదిలీ చేశారు. . ముఖ్యంగా తాగునీటి సమస్య, వీధి దీపాలు, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలన్నారు.

హంపలో 'భవిష్యత్తు గ్యారంటీ' విజయవంతం

ప్రజాశక్తి-మద్దికేర

పత్తికొండ నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి కెయి శ్యాంబాబు ఆదేశాల మేరకు మద్దికేర మండలం హంప గ్రామపంచాయతీలో టిడిపి నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా బిసిల చట్టం. తల్లికి వందనం మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అంశాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలిపారు. 2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తేనే పరిశ్రమలు వచ్చి రాష్ట్రం అభివద్ధి పథంలో నడుస్తుందని కొనియాడారు. రైతులకు నిరుపేద కుటుంబాలకు నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని అన్నారు. క్లస్టర్ ఇంచార్జ్ వేణుగోపాల్ ,కురువ పకీరప్ప, జయన్న, రామాంజనేయులు, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

సంతాపం తెలుపుతున్న ఎమ్మెల్యే

వైసిపి మండల కన్వీనర్ తండ్రి మృతి

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నివాళి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి తండ్రి సోమిరెడ్డి మృతి చెందారు. బుధవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి మృతి చెందిన సోమిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, పాత్రికేయులు సోమిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి రాష్ట్ర యువజన నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, ముక్కరన్న పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కీలకం : ఎంపిడిఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

గ్రామాభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కీలకమని ఎంపిడిఒ సివి.కొండయ్య తెలిపారు. బుధవారం చిప్పగిరి మండల కార్యాలయంలో ఉన్నధికారుల ఆదేశాల మేరకు ఇఒఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి గ్రామాభివృద్ధిపై శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటిరోజు ఎంపిడిఒ కొండయ్య మాట్లాడారు. గ్రామాల్లో పది మందికి ఉపయోగపడే ప్రాధాన్యత పనులను గుర్తించి వాటిని తీర్మానం చేసి ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు పంపించాలని తెలిపారు. గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచితో కలిసి ప్రజలతో మమేకమై సమస్యలను గుర్తుంచేందుకు గ్రామసభలు నిర్వహించాలని చెప్పారు. పిఆర్ ఎఇ చోళ రెడ్డి, పరిపాలన అధికారి శ్రీనివాసులు, ఎపిఒ మాధవ శంకర్, పంచాయతీ కార్యదర్శులు నరేంద్ర, సిసింద్రీ, సుధీర్, జయరాం నాయక్, నారాయణస్వామి, నరసింహులు, సురేంద్ర, రామాంజనేయులు, ప్రమీల పాల్గొన్నారు.

గోనెగండ్ల : మండలంలోని పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికల తయారీపై రెండు రోజులపాటు మండల పరిషత్ సమావేశ భవనంలో శిక్షణ ఇస్తున్నట్లు గోనెగండ్ల ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మొదటి రోజు శిక్షణలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఒ ప్రవీణ్ కుమార్, ఇఒఆర్‌డి నగేష్ శిక్షణ ఇచ్చారు. పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు కీలకమైనవని తెలిపారు. ఈ ప్రణాళికల తయారీలో రూపొందించాల్సిన 29 అంశాల గురించి వారికి వివరించారు. పంచాయతీ కార్యదర్శులు సతీష్, టి.వెంకటేష్, నరేంద్ర, నరసమ్మ, బి.వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

కానరాని ఉపాధి...

- పెరుగుతున్న వలసలు
- నివారణలో అధికారులు విఫలం...
- ప్రారంభంకానీ సీజనల్ హాస్టళ్లు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది ఖరీఫ్, సీజన్‌లో సరైన వర్షాల్లేక రైతులు సాగు చేసిన పంటలు దెబ్బతిన్నాయి. సరైన దిగుబడి లేక పెట్టుబడి కూడా రాక అప్పులు మిగిలాయి. చేసేందుకు పనుల్లేకపోవడంతో ఇల్లు గడవక, అప్పులెలా తీర్చాలో తెలియక కూలీలు, రైతులు వలస బాట పడుతున్నారు. వీరికి ఉపాధి కల్పించి, వలసలను నివారించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

ఆదోని నియోజకవర్గంలో కరువు ఏర్పడడంతో పనుల్లేక వ్యవసాయ కూలీలు, ఆదోని, ఎమ్మిగనూరులో ఉన్న పరిశ్రమలు మూతపడడంతో కార్మికులు బతకడానికి మరోదారి లేక వలసలు వెళ్తున్నారు. గ్రామాల్లో ఉపాధి పనులకు వెళ్లినా సకాలంలో కూలిలు ఇవ్వకపోవడంతో ఇల్లు గడవడం కష్టం కావడంతోనే సుదూర ప్రాంతాలకు వలసలు వెళు తున్నట్లు వారు పేర్కొంటున్నారు. రైతులు, రైతు కూలీలు పొట్ట చేత పట్టుకొని పిల్లలతో సహా ఊరుకాని ఊరుకు వలసబాట పట్టారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా, ఏ రాష్ట్రంలో చూసినా ఆదోని డివిజన్ వ్యవసాయ కూలీలే కనిపించే పరిస్థితి నెలకొంది. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు వర్షాలు లేక పూర్తిగా ఎండిపోయాయి. రబీ సీజన్‌లో పంటలు వేయకపోవడంతో ఇక పనులు లేని పరిస్థితి ఏర్పడింది. ఆదోని నియోజకవర్గంలో అన్ని గ్రామాల నుంచి వలసలు జోరందుకున్నాయి. ముఖ్యంగా మండలంలోని పెద్దహరివాణం, పెద్దతుంబలం, మండిగిరి, గణేకల్, కుప్పగల్, సంతేకుడ్లూరు, చిన్నపెండేకల్, పెసలబండ, మాంత్రికి, కపటి, బైచిగేరి, ఆరేకల్లు, సాంబగల్లు, నెట్టేకల్లు, విరుపాపురం, పెద్దపెండేకల్ తదితర గ్రామాల నుంచి రైల్వే స్టేషన్లు వలసలకు వెళ్లే కూలీలతో నిండిపోతున్నాయి. ఆదోని, ఎమ్మిగనూరు ఆర్‌టిసి బస్టాండ్‌లు బెంగళూరు, గుంటూరుకు వెళ్లే వ్యవసాయ కూలీలతో కిటకిటలాడుతున్నాయి.

పెద్దహరివాణం గ్రామం నుంచి వలస వెళ్తున్న కూలీలు

గ్రామాల్లో రబీ సీజన్ లేకపోవడంతో వ్యవసాయ పనులు డిసెంబర్ నెలలోనే పూర్తయ్యాయి. ఉపాధి పనులు ప్రారంభించడంలో అధికారులు విఫలం చెందారని వామపక్ష నాయకుల విమర్శిస్తున్నారు. రోజురోజుకు గ్రామాల నుంచి ప్రజలు వలసబాట పడుతూనే ఉన్నారు. ఉపాధి పనులకు వెళ్లినా కూలి సక్రమంగా ఇవ్వడం లేదని కూలీలు వాపోయారు. వలస వెళ్లిన కుటుంబాలు పిల్లల చదువులను మధ్యలో ఆపేయకుండా గ్రామాల్లో సీజనల్ హాస్టల్ ప్రారంభించే వారు. ఇంతవరకు వాటి ఊసే లేదు. కొందరు చదువు మధ్యలో ఆపేసి తల్లిదండ్రులతో పాటే వలస వెళ్తున్నారు. మరికొందరు వృద్ధుల దగ్గర వదిలి వెళ్లిపోతున్నారు. ఉపాధి సిబ్బంది సకాలంలో గ్రామాల్లో పనులు కల్పించి ఉంటే వలసలు ఇంతగా ఉండేవి కావనే చర్చ జరుగుతోంది.

ఊళ్లో పనులు లేవు

- ఉల్లిగమ్మ, పెద్దహరివాణం గ్రామం, ఆదోని మండలం

గ్రామంలో పనులు లేకపోవడంతోనే గుంటూరుకు వలస వెళ్తున్నాం. మా గ్రామంలో దాదాపు అన్ని కుటుంబాలూ ఇళ్లకు వాకిళ్లు వేసుకొని వలసలు వెళ్లిపోయారు. నర్సప్పను, ఆరు సంవత్సరాల కుమారుడు నాగరాజును గ్రామంలోనే వదిలి వలస వెళ్తున్నాను.

అమ్మ వెంటే నేను కూడా

- నాగరాజు, 2వ తరగతి, పెద్దహరివాణం గ్రామం, ఆదోని మండలం

మా అమ్మ ఉల్లిగమ్మ వలసపోతోంది. నేను ఇంటి దగ్గర ఉండలేను. మళ్లీ వచ్చి చదువుకుంటాను. మా అమ్మ వలసపోతే మాతో ఉండేదెవరు. అందుకే నేను కూడా వలస పోతున్నాను.

లియాఫీ అభివృద్ధికి తోడ్పడాలి

- లియాఫీ జోనల్ మాజీ ప్రెసిడెంట్ కౌటిక్ విట్టల్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మాట్లాడుతున్న కౌటిక్ విట్టల్

లియాఫీ అభివృద్ధికి ప్రతి ఏజెంటూ తోడ్పడాలని లియాఫీ జోనల్ మాజీ ప్రెసిడెంట్ కౌటిక్ విట్టల్ కోరారు. బుధవారం ఎమ్మిగనూరు బ్రాంచికి వచ్చిన సందర్భంగా స్థానిక లియాఫీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారంలో లియాఫీ కృషి ఎంతో అమోఘమైందని, లియాఫీ అభివృద్ధికి ప్రతి ఏజెంటూ కృషి చేయాలని కోరారు. ఏజెంట్ల గ్రాట్యుటీ పెంపు, గ్రూపు ఇన్సూరెన్స్ పెంపు తదితర అనేక రకాల సౌకర్యాల కల్పనకు కృషి చేసిందని తెలిపారు. ఎల్ఐసి ఏజెంట్ల కోసం లియాఫీ లైఫ్ మెంబర్ తీసుకొచ్చిందని, అందులో ఎక్కువమందిని చేర్పించాలని కోరారు. అలాగే ప్రతి ఏజెంటూ ఈ మూడు నెలల కాలాన్ని బిజినెస్ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని తెలిపారు. లియాఫీ జోనల్ డివిజన్, బ్రాంచి నాయకులు ఆంధ్రయ, రంగస్వామి, రమేష్, సోమన్న, వీరేష్, రమేష్ రావు, మధు, సుధాకర్, దేవేంద్ర మూర్తి పాల్గొన్నారు.

ఆదోని బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలి

- ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న శ్రీకాంత్ రెడ్డి

మహా నగరాలకు కేంద్ర బింధువుగా ఉన్న ఆదోని బస్టాండ్‌లో సౌకర్యాలు కల్పించాలని ఆర్‌సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎసి.శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని కొత్త బస్టాండ్‌ను సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1978లో నిర్మించిన పురాతనమైన ఆదోని బస్టాండ్ ఇప్పటి వరకు కనీస మరమ్మతులకు నోచుకోలేదన్నారు. ఆదోని డివిజన్ పరిధి నుంచి అధిక శాతం మహా నగరాలకు వెళ్తుంటారని తెలిపారు. ఆదోని మీదుగా రాత్రివేళ ప్రయాణించే సమయాల్లో బస చేసేందుకు వసతులతోపాటు తాగునీరు, మురుగుదొడ్లకు తలుపులు, అత్యవసర వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. బస్టాండ్ ఆవరణలో ముళ్లపొదలు పెరిగి దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ అధికారులు బస్టాండ్‌లో సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. జగదీష్ ఉన్నారు.

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు

ప్రజాశక్తి - నందవరం

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు డిమాండ్ చేశారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, ఎమ్మిగనూరు తాలుకా కార్యదర్శి రాముడు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తులసి, అరుణ, భాగ్యమ్మ, గాయత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తోందని విమర్శించారు. అంగన్వాడీల ఉద్యోగ భద్రతకు ముప్పు తెచ్చే విధంగా షోకాజ్ నోటీసులు, ఎస్మా చట్టం ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే పిలిచి అంగన్వాడీ కార్మికుల వేతనాలు పెంచి, సమ్మె విరమించేలా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ రఘువీరాకు వినతిపత్రం అందించారు. యూనియన్ నాయకులు పుష్పవతి, మహేశ్వరమ్మ, లక్ష్మి దేవి, రామలింగమ్మ, వాణి పాల్గొన్నారు. **ఎమ్మిగనూరులో** అంగన్వాడీల సమ్మె 37వ రోజూ కొనసాగింది. సిఐటియు డివిజన్ అధ్యక్షులు గోవిందు, కార్యదర్శి రాముడు, ఎఐటియుసి తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, ఐఎఫ్‌టియు తాలూకా కార్యదర్శి రాజు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్ట్ పట్టణ, మండల నాయకులు శైలజ, నీరజ, నాగలక్ష్మి, కృష్ణవేణి మాట్లాడారు. బుధవారం నుంచి సామూహిక నిరాహార దీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. అవసరమైతే అంగన్వాడీలు ఆమరణ నిరాహార దీక్షలకు వెళ్లడానికి కూడా సిద్ధమయ్యారని చెప్పారు. అంగన్వాడీలు నాగలక్ష్మి, అస్మత్, శ్రీదేవి, రేణుక, నూర్జహాన్, సునీత, గౌసియా, కృష్ణవేణి, పార్వతి, తులసి, బండా లత, శంషాద్ భాను, రాగమ్మ, సుమిత్ర పాల్గొన్నారు. **ఆలూరులో** 37వ రోజూ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. అంగన్వాడీలకు రైతుసంఘం చిప్పగిరి మండల నాయకులు అంజి, ప్రజానాట్యమండలి కాసన్న మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి షాకీర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయశ్రీ, బాలరంగమ్మ, సిపిఎం నాయకులు కృష్ణ, అంగన్వాడీ యూనియన్ నాయకులు భారతి, లక్ష్మీ, సరస్వతి, సుజాత, వెంకటలక్ష్మి పాల్గొన్నారు. **ఆదోని**లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు వరలక్ష్మి, సరోజ, జానకి అధ్యక్షతన నిరవధిక నిరాహార దీక్షలను ప్రారంభించారు. సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పిఎస్.గోపాల్, మండల అధ్యక్షులు రామాంజనేయులు, ఎఐటియుసి నాయకులు వీరేష్, విజయ్, ఐఎఫ్‌టియు నాయకులు ఎంకప్ప, మల్లికార్జున మాట్లాడారు. నాయకుల ఆరోగ్యం క్షీణిస్తే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అంగన్వాడీలు గీత, విమల, పద్మ, సోమక్క, లలిత, ఉమా, లక్ష్మీదేవి, ఆంథోనమ్మ, శారద, గౌసియా, గీత, ఈరమ్మ పాల్గొన్నారు. **పెద్దకడబూరులో** అంగన్వాడీలు ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. నిరవధిక సమ్మె 37వ రోజుకు చేరినా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందని అంగన్వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, చిట్టెమ్మ, శారద, అరుణ పాల్గొన్నారు. **మంత్రాలయం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 37వ రోజుకు చేరుకుంది. ప్రాజెక్ట్ అధ్యక్షులు విశాలాక్షి, ఉపాధ్యక్షులు భీమేశ్వరి, ప్రమీల, లావణ్య అధ్యక్షతన జరిగిన సమ్మెలో సిఐటియు మండల కార్యదర్శి హెచ్.జయరాజు మాట్లాడారు. సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నందవరంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు

ఎమ్మిగనూరులో ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు

పెద్దకడబూరులో ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

ఆలూరులో అంగన్వాడీలకు మద్దతు తెలుపుతున్న అంజి

టిడ్కో గృహ కేటాయింపు ఎప్పుడో..?

- అంతా సిద్ధమంటున్న అధికారులు - జరగని గృహ ప్రవేశాలు

ప్రజాశక్తి - ఆదోని

పేదోడికి గూడు కల్పించి, సొంతింటి కల సాకారం చేస్తామని ప్రభుత్వాలు చెబుతూనే ఉన్నాయి. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వాలు కాలయాపన చేస్తూనే ఉన్నాయి. తమ సొంతింటి కల.. కలగానే మిగులుతుందని పేదలు నిరుత్సాహ పడుతున్నారు. సొంతింటి కల సాకారం చేస్తామని జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ప్రకటన జారీ చేయడంతో ఇళ్లు లేని వారందరూ హర్షించారు. తాము అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు సరిపడే మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించి పేదలకు కేటాయిస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా టిడ్కో గృహాలు నిరుపయోగంగానే ఉన్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించి గృహ సముదాయం నిర్మించినప్పటికీ రాజకీయ పేచి కారణంగా పిచ్చుక గూళ్లుగా మారుతున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

నిరుపయోగంగా గృహాలు

ఆదోని పట్టణ శివారులోని సిరుగుప్ప రోడ్డులో గత టిడిపి హయాంలో టిడ్కో గృహ నిర్మాణం మొదలైంది. నిర్మాణ సముదాయం పూర్తి కాకుండానే అప్పటి ప్రభుత్వం హడావిడిగా కొందరితో గృహ ప్రవేశాలు కల్పించి అంతా పూర్తయిందని నమ్మించే ప్రయత్నం చేసింది. అక్కడ మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, రోడ్లు, డ్రెయినేజీ సదుపాయాలు లేకపోవడంతో గృహ ప్రవేశాలు చేసిన వారు సైతం అటు వైపు కన్నెత్తి చూడని పరిస్థితి దాపురించింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే అక్కడ వసతులు కల్పిస్తారని అందరూ భావించారు. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని గృహాలకు రంగులు వేయించారని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అంతా సిద్ధం చేశామని హడావిడిగా మంత్రి ఆదిమూలపు సురేష్‌తో గృహాలు ప్రారంభింప చేయించారు. ఆ ప్రక్రియ జరిగి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు పేదలకు కేటాయించకపోవడంతో కళ్లకు కాయలు కాసేలా లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు

సౌకర్యాలు కరువు

టిడ్కో గృహ సముదాయంలో 4,720 గృహాల నిర్మాణం చేపట్టారు. అందులో రూ.500 డిపాజిట్ చెల్లించిన వారి గృహాలు 4200 కాగా వారందరికీ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని అధికారులు చెబుతున్నారు. రూ.25 వేల డిపాజిట్ చెల్లించిన వారికి 160 గృహాలు మంజూరు కాగా ఇప్పటికే 90 గృహాలు లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేశామని అధికారులు వివరిస్తున్నారు. రూ.50 వేలు డిపాజిట్ చెల్లించిన వారికి 352 గృహాలు మంజూరయ్యాయని, అందులో 140 గృహాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

త్వరలోనే లబ్ధిదారులకు అప్పగిస్తాం

- శివ, సిఎల్‌టిసి

టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఊపందుకుంది. ఇప్పటికే 1500 మంది లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించాం. విద్యుత్ మీటర్ సమస్య కూడా పరిష్కరించాం. కనెక్షన్ కోసం లబ్ధిదారులు రూ.450 చెల్లించే విధంగా ట్రాన్స్‌కో అధికారులతో ప్రభుత్వం మాట్లాడింది. డాక్యుమెంట్, ఆధార్ కార్డు జిరాక్స్‌తో మీటర్‌కు దరఖాస్తు చేసుకోవాలని లబ్ధిదారులకు చెబుతున్నాం. కొందరు లబ్ధిదారులు చనిపోవడంతో డాక్యుమెంటేషన్ సమస్య ఉంది. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తాం.

తాగునీటి సదుపాయం కల్పిస్తాం

- రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్

బసాపురం, పర్వతాపురం ఎస్ఎస్ ట్యాంకుల నుంచి టిడ్కో గృహ సముదాయానికి పైపులైను ఏర్పాటు పూర్తయింది. చిన్న, చిన్న సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తాం. టిడ్కో గృహ సముదాయం సమీపంలోనే ఆస్పత్రి, స్కూల్, పార్కు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతోంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే గృహ ప్రవేశాలు చేయిస్తాం.

సామాజిక సమత సంకల్ప సభను జయప్రదం చేయండి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి - ఆస్పరి

ఈనెల 19న విజయవాడలో జరిగే సామాజిక సమత సంకల్ప సభను జయప్రదం చేయాలని జడ్‌పిటిసి దొరబాబు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పాండు కోరారు. బుధవారం వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ విరుపాక్షి ఆదేశాల మేరకు మండలంలోని స్థానిక గాంధీ పార్కులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామాజిక సమత సంకల్ప సభకు వైసిపి నాయకులు, దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ విజయవాడ నడిబొడ్డున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. 18న ఆస్పరి మండలం నుంచి బస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మండలంలోని ప్రతి ఒక్కరూ సభకు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. బిణిగేరి సర్పంచి వెంకటేష్, నాయకులు ప్రకాష్, వీరభద్రి, తిమ్మప్ప, నరసప్ప, గఫూర్, రంగన్న, తిప్పన్న, ఈరన్న, గోవిందు, పులికొండ, బజారి, వీరేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది

కర్నూలు IVth అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A.No. 311/2022 O.S.No.720/2022

ఆర్.మహేశ్వర రెడ్డి వగైరాలు. ...అర్జీదారులు
వర్సెస్
డి.శ్రీనివాసరెడ్డి వగైరాలు. ...రెస్పాండెంట్లు

నోటీసులు

పై కేసులోని రెస్పాండెంట్లు అర్జీదారుల స్థిరాస్తులపై దౌర్జన్యముగా ప్రవేశించుటకు ప్రయత్నించుచున్నందున అర్జీదారులు ఇంజక్షన్ రాగోరి దావా పై కోర్టులో దాఖలు చేసియున్నారు. ఒకటి మరియు రెండవ రెస్పాండెంట్ కు ఎన్నిసార్లు నోటీసులు పంపినను ముట్టనందున పేపరు లో తెలియజేయ డమైనది. ఒకటి మరియు రెండవ రెస్పాండెంట్ కు ఏమైనా అభ్యంతరములున్నచో ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ 31-01-2024 ఉదయము 10.30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

1 మరియు 2 రెస్పాండెంట్ అడ్రస్సులు :
1) డి.శ్రీనివాసరెడ్డి తండ్రి లేటు దండు క్రిష్ణారెడ్డి R/o H.No. 4-111-2A, న్యూ పోస్టల్ కాలనీ, స్టాన్‌టాన్‌పురము గ్రామము, కర్నూలు సిటి.
2) రాజారెడ్డి తండ్రి లేటు దండు క్రిష్ణారెడ్డి H.No. 3-166, సల్కాపురం గ్రామము, కర్నూలు సిటీ

అర్జీదారుల వకీలు
ఎస్.చాంద్ బాషా, కర్నూలు.
సెల్ : 9440167696

కర్నూలు IVth అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.No.720/2022

ఆర్.మహేశ్వర రెడ్డి వగైరాలు. ...వాదులు
వర్సెస్
డి.శ్రీనివాసరెడ్డి వగైరాలు. ...ప్రతివాదులు

దావా సమనులు

పై కేసులోని ప్రతివాదులు, వాదుల స్థిరాస్తులపై దౌర్జన్యముగా ప్రవేశించుటకు ప్రయత్నించుచున్నందున వాదులు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. ఒకటి మరియు రెండవ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు కోర్టుద్వారా సమనులు పంపినను ముట్టనందున పేపరు లో తెలియజేయ డమైనది. ఒకటి మరియు రెండవ ప్రతివాదికి ఏమైనా అభ్యంతరము లున్నచో ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ 31-01-2024 ఉదయము 10.30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

1 మరియు 2 రెస్పాండెంట్ అడ్రస్సులు :
1) డి.శ్రీనివాసరెడ్డి తండ్రి లేటు దండు క్రిష్ణారెడ్డి R/o H.No. 4-111-2A, న్యూ పోస్టల్ కాలనీ, స్టాన్‌టాన్‌పురము గ్రామము, కర్నూలు సిటి.
2) రాజారెడ్డి తండ్రి లేటు దండు క్రిష్ణారెడ్డి H.No. 3-166, సల్కాపురం గ్రామము, కర్నూలు సిటీ

అర్జీదారుల వకీలు
ఎస్.చాంద్ బాషా, కర్నూలు.
సెల్ : 9440167696

'ఆడుదాం ఆంధ్ర' క్రికెట్ విజేత ముగతి-1

ప్రజాశక్తి - నందవరం

'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో ముగతి గ్రామానికి చెందిన ముగతి-1 జట్టు విజయం సాధించిందని ఎంపిడిఒ దశరథ రామయ్య తెలిపారు. బుధవారం నందవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు. ముగతి గ్రామానికి చెందిన రెండు జట్లు ఫైనల్‌కు చేరుకోగా, వాటిలో ముగతి-1 విజయం సాధించింది. గెలిచిన జట్టుకు ట్రోఫీని అందించారు. ఈ సందర్భంగా వైసిపి మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, ముగతి సర్పంచి విరుపాక్షి రెడ్డి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని తెలిపారు. గెలిచిన వారు గొప్ప, ఓడినవారు తక్కువనే సిద్ధాంతాలను క్రీడాకారులు పక్కనపెట్టి గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడల్లో ముందుకు సాగాలని కోరారు. తహశీల్దార్ నిత్యానంద రాజు, ఎస్ఐ పి.తిమ్మయ్య, ఎఒ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ట్రోఫీని అందిస్తున్న అధికారులు, వైసిపి నాయకులు

రాజకీయ నాయకులు సంయమనం పాటించాలి

- ఆదోని జిల్లా సాధన సమితి అధ్యక్షులు నూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

రాజ్యాంగం కల్పించిన రాజకీయ ప్రచార హక్కులను స్వేచ్ఛగా వినియోగించేలా రాజకీయ పార్టీ నాయకులు సంయమనం పాటించాలని ఆదోని జిల్లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూర్ అహ్మద్ కోరారు. ఆదోనిలోని విజయనగర్ కాలనీలో వైసిపి కార్యకర్త చేతిలో దాడికి గురైన టిడిపి కార్యకర్త షేక్ రసూల్‌ను బుధవారం పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నూర్ అహ్మద్ మాట్లాడారు. రాజకీయ దాడులపై పోలీసు నిఘా వర్గాల నివేదికల ఆధారంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. విమర్శలు చేస్తే దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. విమర్శలను స్వీకరించి అభివృద్ధి చేయడమే నాయకుని లక్షణమన్నారు. అధికార పార్టీ నాయకులు సహనం కోల్పోయి దాడులకు పాల్పడడం తగదన్నారు. నాయకులు వసీమ్ సాహేబ్, నరేంద్ర, అస్తం ఉన్నారు.

బాధితుని పరామర్శిస్తున్న నూర్ అహ్మద్

సబ్ కలెక్టర్‌కు సన్మానం

హోళగుంద : ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మను మాల మహానాడు జిల్లా నాయకులు బుధవారం పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళితులపై జరుగుతున్న దాడులను మాల మహానాడు నాయకులు సబ్ కలెక్టర్‌కు వివరించారు. అలాగే జిఒ 53ను, మాదాసి, మాదారి కురువ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరారు. మాల మహానాడు జిల్లా కార్యదర్శి వన్నూరప్ప, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కురుకుంద గోపాల్, జిల్లా యూత్ ప్రెసిడెంట్ వెంకటరాముడు, నాయకులు ఆది కేశవ పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

KURNOOL MUNICIPAL CORPORATION
e-Procurement Notice

Tender Notice No.21-1 to 21-12/GGMP/EE&SE/Knl/23-24, dt.12-01-2024
(3 days short tender)

Name of the Scheme	GGMP Funds
No of works	12
Bid document download starting date	18/01/2024 at 5:30 P.M
Bid document download end date	22/01/2024 at 4:00 P.M
Last Date & Time for receipt of Bids	22/01/2024 at 5:00 P.M
Commercial Bid Opening Date	22/01/2024 at 5:30 P.M

Further details and Corrigendum can be seen @e procurement market place at **www.tender.apeprocurement.gov.in** A.Bhargav Teja, I.A.S., Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.
For Contact 9849908497, 9849908470.

Sd/- A.Bhargav Teja, I.A.S.,
Commissioner, Kurnool Municipal Corporation, Kurnool.

అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న జాయింట్ కలెక్టర్

కోటి సంతకాలతో నిరసన

- అంగన్‌వాడీల మద్దతుగా కేంద్రాల లబ్ధిదారులు
- బండి ఆత్మకూరులో సిపిఎం, బనగానపల్లెలో పిఎన్‌ఎం, డోన్‌లో యుటిఎఫ్, జెవివి మద్దతు
- ఆత్మకూరులో శవాసనం, పాములపాడు, జూపాడుబంగ్లాలో ఉరితాళ్లతో..
- 37వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె

ప్రజాశక్తి - విలేకరులు

తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా 37వ రోజు బుధవారం నంద్యాల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాలలో జగనన్నకు చెబుదారం పేరుతో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. బండి ఆత్మకూర్‌లో సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ పాల్గొని మాట్లాడారు. ఆత్మకూరులో అంగన్‌వాడీలు శవాసనం వేస్తూ, పాములపాడులో ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

నంద్యాల కలెక్టరేట్ : 'జగనన్నా మా పైన కక్ష సాధింపు చర్యలు ఏల... మీ ఆస్తులు అడిగామా...? మీ పదవులు అడిగామా...? మేము చేస్తున్న పనికి కనీస వేతనం మాత్రమే అడుగుతున్నాం.. సలహాదారులకు ఇచ్చినట్లుగా లక్షలు అడగడం లేదుకదన్నా..? ఎందుకు మా పై అంత కక్ష..? అక్కసు.. ఇప్పటికైనా స్పందించండి సిఎం గారు.. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీలనే కదా అమలు చేయమని అడుగుతున్నాం..' అంటూ అంగన్వాడీలు మనోవేదనను వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 37వ రోజు కొనసాగింది. నంద్యాల జిల్లా కేంద్రంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం పేరుతో అంగన్వాడీలు లబ్ధిదారులతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలిపారు. అంగన్వాడీల బాధలు చూడలేక లబ్ధిదారులు ముందుకొచ్చి సంతకాలు చేశారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు తోట మద్దులు, పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి కెఎండి.గౌస్, ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నిర్మలమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, ప్రాజెక్టు కార్యదర్శి సునీతమ్మ, టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు : సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి పి.రమేష్ కుమార్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి **మిగతా 6వ పేజీలో...**

మిగతా 6వ పేజీలో...

నంద్యాలలో లబ్ధిదారుల నుండి సేకరించిన సంతకాల ప్రతులను చూపుతున్న అంగన్వాడీలు

బండి ఆత్మకూర్‌లో సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

న్యాయమార్గంలో నడవాలి

- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నిర్దేశించిన సామాజిక న్యాయమార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సామాజిక సమతా సంకల్పంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఛాయా చిత్ర ప్రదర్శనను జాయింట్ కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జెసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19న విజయవాడలో దాదాపు రూ.400 కోట్లతో 20 ఎకరాలలో అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటుతో పాటు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని సామాజిక న్యాయానికి స్ఫూర్తిగా ఘనంగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక సమతా సంకల్పం (జన్ బాగీదరి) కార్యక్రమాన్ని, ఛాయాచిత్ర ప్రదర్శన కలెక్టరేట్లో నిర్వహించినట్లు తెలిపారు. అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప దార్శనీకుడని, సామాజిక న్యాయం సాధించడంలో ఆయన మార్గం అనుసరణీయమని అన్నారు. అనంతరం దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్, మాల మహానాడు రాష్ట్ర గౌరవాధ్యక్షులు లింగస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లక్ష్మన్న, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జీవన్ రాజు, దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షులు కృష్ణ తదితరులు మాట్లాడారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన సమాజానికి చేసిన సేవ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని పేర్కొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన అంబేద్కర్ ఫొటో ఎగ్జిబిషన్ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి చింతామణి, మున్సిపల్ కమీషనర్ రవిచంద్రారెడ్డి, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, వివిధ దళిత సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో పూర్ణాహుతి

ప్రజాశక్తి - శ్రీశైలం

మకర సంక్రమణన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రంలో జరుగుతున్న సంక్రాంతి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం పూర్ణాహుతి కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి యాగశాలలో చండీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూల స్నానం, మహదాశీర్వచనం, సదస్యం నాగవల్లి కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా పూర్ణాహుతి కార్యక్రమంలో నారికేళములు, సుగంధ ద్రవ్యాలు, నూతన వస్త్రాలు, పగడం, ముత్యం వంటివి హోమ గుండంలో సమర్పించారు. ఆ తర్వాత వసంతోత్సవం, అనంతరం చండీశ్వర స్వామికి అవబృత స్నానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఒ పెద్దిరాజు దంపతులు,, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చక్రపాణి రెడ్డి దంపతులు, ఏఈఒ మోహన్, అర్చకులు, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

సదస్యం నాగవల్లి : సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో బుధవారం సాయంకాలం స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణ మండపంలో సదస్యం నాగవల్లి కార్యక్రమాలను సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఇందులో వేద పండితుల చేత వేద స్వస్తి నిర్వహించారు. నాగవల్లి కార్యక్రమంలో సంక్రాంతి పర్వదినం కల్యాణోత్సవం నిర్వ హించబడిన అమ్మవారికి ఆగమ శాస్త్రానుసారం మెట్టెలు, నల్లపూసలు సమర్పించారు.

ధ్వజారోహణ : సంక్రాంతి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సాయంకాలం సదస్యం నాగవల్లి కార్యక్రమం అనంతరం ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉత్సవాలు ప్రారంభం రోజున ధ్వజారోహణ కార్యక్రమంలో నిర్వహించిన ధ్వజపటాన్ని అవరోహించారు.

పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటాలను ఉధృతం చేయాలని, ఈ పోరాటాలలో ప్రజలను భాగస్వాములు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం బండి ఆత్మకూరులో సిపిఎం మండల కమిటీ సమావేశం నాయకులు డేవిడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన హక్కులను సాధించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కడప ఉక్కు, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీల సమస్యలను పరిష్కరించ లేదన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదాను తీసుకురాలేదని చెప్పారు. విశాఖ రైల్వే జోన్‌ను పక్కన పెట్టారని, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగి పోయిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. చెంచు గిరిజనుల అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ఇలాంటి సమస్యలపై పోరాటాలు ఉధృతం చేసి ప్రజలను భాగస్వాములు చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ప్రజా ఉద్యమాలు బలంగా నిర్వహించినప్పుడే ప్రజలకు సిపిఎం మరింత చేరువవుతుందని అన్నారు. ప్రజా సమస్యలపై పార్టీ నాయకులు ఎప్పటి కప్పుడు స్పందిస్తూ పోరాటాలు చేయాలని తెలిపారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ కులం, మతం ఆయుధాలుగా చేసుకొని ఓట్లు దండుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బిజెపి ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తూ రాష్ట్రానికి రావాల్సిన హక్కులను విస్మరించారని విమర్శించారు. మండల స్థాయిలో ఉన్న సమస్యలపై పార్టీ నాయకులు నిరంతరం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, వ్యకాసం, సిఐటియు నాయకులు రాజు, మహిళా నాయకురాలు భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రారంభిస్తున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

కొండపేటలో సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు

- డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలోని కొండపేటలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నూతనంగా సులభ్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేసినట్లు డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని కొండపేట నంద్యాల రైల్వే గేట్ల దగ్గర బేతంచెర్ల, నంద్యాల, రాయలచెరువు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సులభ్ కాంప్లెక్స్‌ను మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పురుషులు, ప్రయాణికులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సులభ్ కాంప్లెక్స్‌ను నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, ఏఈ సురేష్, వైస్ చైర్మన్‌లు కొట్రికే హరికిషన్, ఎస్ఎండి జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్‌లు టిఇ దినేష్ గౌడ్, బుర్రు రమాదేవి, మౌలాబీ, పాతిమాబీ, మహేశ్వరరెడ్డి, ఆర్ట్ రమణ, వైసిపి నాయకులు సతీష్, శ్రీధర్ నాయుడు, మేకల నాగరాజు, గౌండ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వైసిపి నాయకుడు మృతి

ప్రజాశక్తి - బనగానపల్లె : పట్టణంలోని ముత్తుమియ్య కాలనీకు చెందిన వైసిపి మైనార్టీ నాయకుడు అబ్బాస్ హుస్సేన్ అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. అబ్బాస్ హుస్సేన్ కిడ్నీ సమస్యతో బాధపడుతూ కర్నూలు ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి అబ్బాస్ హుస్సేన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న కాటసాని ఓబుల్ రెడ్డి

ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- నిర్బంధం ప్రయోగిస్తే రాబోయే ఎన్నికల్లో మూల్యం తప్పదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మహిళలపై నిర్బంధం ప్రయోగిస్తే జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సింది వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు హెచ్చరించారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ నందికొట్కూరులో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎం.నాగేశ్వరావు మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా చిన్న పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ఈ సంస్థను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, వీటి నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం బడ్జెట్లో నిధులు కేటాయించి ఖర్చు చేయాల్సి ఉందన్నారు. అయితే కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అంగన్వాడీ వ్యవస్థను విచ్ఛిన్నం చేయడానికి కేంద్ర బడ్జెట్లో రూ.25 వేల కోట్ల నుండి రూ.15 వేల కోట్లకు తగ్గించారని తెలిపారు. మోడీ 8 సంవత్సరాలలో తను ఆహారానికి వినియోగిస్తున్న ఖర్చు దాదాపు రూ.110 కోట్లు అని, ప్రతి సంవత్సరం తన వ్యక్తిగత తిండి కోసం రూ.12 కోట్లు ఖర్చు పెడుతున్న మోడీకి పసిపిల్లలకు, గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందించడానికి బడ్జెట్లో నిధులు తగ్గించడం విచారకర మన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు తెలంగాణ కన్నా రూ.1000 అదనంగా ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడుగుతున్న అంగన్వాడీలపై నిర్బంధం, ఎస్మా చట్టం, నోటీసులు ఇవ్వడం దుర్మార్గమన్నారు. క్రిస్టమస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలను జరపకుండా మహిళలను రోడ్డుపైకి రాష్ట్ర ప్రభుత్వం నెట్టివేసిందని విమర్శించారు. అంగన్వాడీల ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు తెలియజేయాలని ఆయన తీర్మానాన్ని ప్రతిపాదించారు. అనంతరం టిడిపి నాయకులు ముర్తుజావలి, భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంతియాజ్ భాష, జనసేన పార్టీ నాయకులు రవికుమార్, నాగరాజు, సిపిఎంఎల్ పార్టీ నాయకులు పి లాజరస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రేమ రాజు, బిసి సంఘం నాయకులు గోకారి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసురత్నం, రైతు సంఘం కార్యదర్శి బెస్తరాజు, కెవిపిఎస్ నాయకులు రంగమ్మ, జయరాన్ని, మహిళా సంఘం రత్నమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్, వ్యకాసం నాయకులు ఎం.కర్ణ, వెంకటేశ్వర్లు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, నాగన్న, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు

ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు

- జిల్లా వ్యాప్తంగా 19 బైండోవర్ కేసులు నమోదు
- ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ పరిధుల చెక్ పోస్ట్‌ల వద్ద పోలీసులు, సెబ్ (సెబీ) అధికారులు బుధవారం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. తనిఖీలలో భాగంగా నాటు సారాపై పోలీసులు చేపట్టిన దాడులలో 20 కేసులు నమోదు చేసి 24 మందిని అరెస్ట్ చేశారన్నారు. వారి వద్ద నుండి 53 లీటర్ల సారా, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారన్నారు. 13 డిపిఎల్ కేసులలో 308 మద్యం బాటిళ్ళను, 2 ఎన్‌డిపిఎల్ కేసులలో 66 మద్యం బాటిళ్ల మొత్తం 374 ఎపి, తెలంగాణ మద్యం బాటిళ్ళు సీజ్ చేసినట్లు తెలిపారు. ఒక మట్కా కేసు నమోదు చేసి రూ. 10,300 స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పోలీసు అధికారులు సిబ్బంది సహాయంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు చేపట్టగా 2 కేసులు నమోదు చెయ్యడంతో పాటు 8 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. 19 బైండోవర్ కేసులు నమోదు చేసి సంబంధిత అధికారుల వద్ద హాజరు పరిచినట్లు చెప్పారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా తయారీ, రవాణా, విక్రయం చేసినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, పలుమార్లు కేసులలో ఉన్న వారు వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

ప్రజాశక్తి - బేతంచర్ల

విజయనగర సామ్రాజ్య పరిపాలకులు శ్రీకృష్ణదేవరాయల 563వ జయంతి వేడుకలను బుధవారం బేతంచెర్ల పట్టణంలో బలిజ సంఘం నాయకులు కృష్ణుడు, సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు మంచి పరిపాలన దక్షతతో పాటు ఆలయాలు, ప్రాజెక్టు నిర్మాణాలు ఎంతో పటిష్టంగా నిర్మించి సుస్థిర పరిపాలన చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు హరి, వీరభద్రుడు, శ్రీనివాసులు, మద్దిలేటి, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 2024 క్యాలెండర్, డైరిని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

నిష్పక్షపాత్ర పోషిస్తున్న ప్రజాశక్తి

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-డోన్

పత్రికా రంగంలో ప్రజాశక్తి నిష్పక్షపాత, నిక్కచ్చిగా వార్తలు ప్రచురిస్తుందని ఆర్థికశాఖమంత్రి బుగ్గనరాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. బుధవారం డోన్‌లో మంత్రి కార్యాలయంలో ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను, డైరీని ఆర్థికమంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాశక్తి ప్రజల పక్షాన సరయిన విశ్లేషణలను, వాస్తవాలను ప్రచురిస్తుందన్నారు. ఇలాంటి పత్రికలు ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలను పత్రికలు కాపాడలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య, డోన్ ప్రజాశక్తి విలేకరి దార గోపికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా భార్గవరామ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని భూమా అఖిల ప్రియ స్వగృహంలో టిడిపి తాలూకా యువ నాయకులు భార్గవ రామ్ నాయుడు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఆళ్లగడ్డ అడ్వకేట్స్ సిరిమల్లె రమణయ్య, బత్తిని శివప్రసాదరావు అధ్వర్యంలో భార్గవరామ్‌తో కేక్ కట్ చేయించి శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు తోట నరసయ్య, పి.సుబ్బయ్య, ఓ.వెంకటయ్య, కె.వెంకటేశ్వర్లు, ఎన్.సుదర్శన్, జి.శ్రీనివాసులు, రుషికేశ్ రెడ్డి, జాకీర్ గోల్డ్, అజయ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

భార్గవ్ రామ్ నాయుడును సన్మానిస్తున్న నాయకులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

కబడ్డీ పోటీల విజేత చిన్న కంబలూరు భరత్ జట్టు

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలలో చిన్న కంబలూరు భరత్ టీం విజేతగా నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ పోటీలలో భరత్ టీం విజేతగా నిలవగా రూ.20 వేలు, రెండో విజేత అనిల్ రమేష్ టీం రూ. 15 వేలు, మూడో విజేత కోటపాడు జట్టు రూ.10 వేలు, చాకరాజువేముల దస్తగిరి టీం నాలుగో విజేతగా నిలిచింది. రూ. 5 వేలు నగదు గెలుచుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు జంగా బాలేశ్వర రెడ్డి, దస్తగిరి రెడ్డి, ఎడవలి ప్రసాద్, సందయ్య, శేఖర్, హమాలి యూత్, ఉపాధి హామీ టీం సభ్యులు పాల్గొన్నారు.

విస్తృతంగా మొక్కల పెంపకం : ఇఒ

ప్రజాశక్తి - శ్రీశైలం

సంక్రాంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైల క్షేత్రంలో విస్తృతంగా మొక్కలు నాటి పెంచే కార్యక్రమాన్ని చేపట్టినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు బుధవారం తెలిపారు. క్షేత్రంలో ఆహ్లాదకర వాతావరణం, సుందరీకరణ, పచ్చదనాన్ని పెంపొందించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ చక్రపాణి రెడ్డి, ప్రజా సంబంధాల అధికారి టి శ్రీనివాసరావు, శ్రీశైల ప్రభ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్, హార్టికల్చర్ అధికారి లోకేష్ తదితరులు పాల్గొని ఆలయ ప్రాంగణంలో, బాహ్య వలయ రహదారి, డివైడర్లలో, అంతర్గత మార్గాలలో, సాలు మండపాల ముందు భాగాలలో, సాలు మండపాల పొడవునా, నవబ్రహ్మలయాల ముందు భాగాలలో, సహస్ర దీపాలంకరణ మండపం ముందు భాగం, అమ్మవారి ఆలయ మెట్ల మార్గం, ఆలయ మహాద్వారం ముందు ఇరువైపులా మొక్కలు కుండీలను ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో పలు రకాల కళకృతుల మొక్కలు నాటారు.

మొక్కలు నాటుతున్న దేవస్థానం చైర్మన్, ఇఒ

హోరాహోరీగా అంతర్ రాష్ట్ర పాలబండ పోటీలు

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లిలో తాండవ మల్లేశ్వర స్వామి తిరునాల సందర్భంగా ఏర్పాటు చేసిన అంతర్ రాష్ట్రస్థాయి పాల బండ పోటీలు బుధవారం హోరాహోరీగా జరిగాయి. ఈ పోటీలను ఎంపిపి కుసుమలత, నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, ఎస్ఐ హుస్సేన్ బాషాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల మండలంలో అంతర్ రాష్ట్ర పాలబండ పోటీలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ పోటీల్లో మొత్తం 9 జతల ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామానికి చెందిన బైరపోగువారి వృషభాలు 2441.2 అడుగులు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. వీరికి రాష్ట్ర షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి సహకారంతో రూ. 50 వేలు బహుమతి అందజేశారు. కర్నూలు జిల్లా పి.రుద్రవరం ఎల్ల గౌడ్ వృషభాలు 2334.6 అడుగులు లాగి రెండవ స్థానంలో నిలవగా జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డిల సహకారంతో రూ. 30 వేలు ప్రదానం చేశారు. డోన్ మండలం మల్యాల ఎస్ఎస్వి ట్రేడర్స్ వారి వృషభాలు 2167.4 అడుగులు లాగి మూడో స్థానంలో నిలవగా సిఎం ఆగ్రో ఏజెన్సీ, స్వరాజ్ ట్రాక్టర్ షోరూం ఆత్మకూర్, ఐచర్ షోరూమ్ నందికొట్కూరు సహకారంతో రూ. 20 వేలు అందజేశారు. కోడుమూరు మండలం వెంకటగిరి కృష్ణ ప్రసాద్ వృషభాలు 2098.2 అడుగులు లాగి నాలుగవ బహుమతి నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరుజనార్ధన్ రెడ్డి సహకారంతో రూ. 10 వేలు అందుకున్నారు. పి.రుద్రవరం గోపాల్ గౌడ్ వృషభాలు 1859.2 అడుగులు లాగి ఐదవ బహుమతి గజ్జల వెంకటరమణ యాదవ్ సహకారంతో రూ. 5 వేలు, తుగ్గలి మండలం ఆలంకొండ మునిరంగడు, బొందిమడుగుల షేక్షావలి వృషభాలు 1835 అడుగుల లాగి ఆరవ బహుమతి తెలుగు అశోక్ సహకారంతో రూ. 3 వేలు అందుకున్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గుణంపల్లి వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు పురుషోత్తం రెడ్డి, వాసుదేవ రెడ్డి సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎంపిపి, ఎస్ఐ, సొసైటీ చైర్మన్ తదితరులు

కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి, సచివాలయ కన్వీనర్లు చింతమాను శ్రీనివాసులు యాదవ్, లింగారెడ్డి, మండల కోఆర్డినేటర్ పరుశురాముడు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

19న అంబేద్కర్ విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవం

- విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ నెల 19న విజయవాడలో జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, స్మృతివనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషాలు కోరారు. బుధవారం స్థానిక వైసిపి కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీ విజయవాడలో 20 ఎకరాల సువిశాల ప్రాంగణంలో రూ. 404 కోట్లతో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతివనాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో నంద్యాల నియోజకవర్గ ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ విజయశేఖర్ రెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్యదర్శి కారు రవికుమార్, నంద్యాల పట్టణ అధ్యక్షులు పున్నా శేషయ్య, జాకీర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ అనీల అమృతరాజ్, వైసిపి నాయకులు దేశం సుధాకర్రెడ్డి, బీమనిపల్లి వెంకట సుబ్బయ్య, రామచంద్రుడు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శంకరానాయక్, రాయలసీమ జోన్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు సాయిరాంరెడ్డి, బసవేశ్వరరెడ్డి, శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

వన్యప్రాణులు, అడవుల అభివృద్ధికి కృషి

- ఆవుల పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఎవిఎన్ రెడ్డి

- ఫారెస్టు అధికారులకు గ్రాస్ కట్టర్స్, ఎయిర్ బ్లోయర్‌లు విరాళం

ప్రజాశక్తి - పాములపాడు

నల్లమల అడవులు, వన్యప్రాణుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆవుల పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నల్లమల ఫారెస్ట్ నంద్యాల జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ ఆవుల వెంకటనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఎన్ఎస్టిఆర్ ప్రకాశం, నంద్యాల జిల్లాల అటవీశాఖ అధికారులకు ఎఫ్డిఎఫ్టి మూర్తి, నంద్యాల డిఎఫ్ఒ అనురాగ మీనా, ఆత్మకూర్ డిఎఫ్ఒ, మార్కాపురం డిఎఫ్ఒలకు రూ. 10 లక్షలు విలువ చేసే 15 గ్రాస్ కట్టర్స్ (గడ్డిని కోసే మిషన్లు) 15 ఎయిర్ బ్లోయర్స్ (గాలి ద్వారా మంటలు ఆర్పే మిషన్లు) ఆవుల వెంకటనారాయణ రెడ్డి, రుక్‌టెన్ సింపాని జపాన్ ఎండి సీఈవో నెరెన్ నారాయణ, రుక్ టెన్ సింపాని జర్మనీ హెడ్ వి.బద్రీనాథ్‌లు ఫారెస్ట్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన్యప్రాణుల అభివృద్ధి, అడవుల అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ వైల్డ్ వార్డెన్ పువ్వాడి భాస్కర్, వెలుగోడు ఎంపిపి లాలం రమేష్, సూర్యం రెడ్డి, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

ఫారెస్టు అధికారులకు గ్రాస్ కట్టర్స్‌ను అందజేస్తున్న ఎవిఎన్ రెడ్డి తదితరులు

వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా పరిషత్ చైర్మన్ తదితరులు

టిడిపిని వీడి వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలోని కోయిలకుంట్ల పట్టణం సంతపేటకు చెందిన ఇమామ్ హుస్సేన్, చాంద్ భాషా, హుస్సేన్ భాష, హుస్సేన్ వలి,తెలుగు బుజ్జి, నజీర్, దాస్, వలి, మహబూబ్ బాషా, మున్నా, నాయుడు, చాంద్ భాష, కరీం భాష, పెద్ద ఇమామ్‌లు టిడిపిని వీడి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైసిపిలో బుధవారం చేరారు. వారికి ఎమ్మెల్యే వైసీపీ కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తుండడంతో ఆకర్షితులై వైసిపిలో చేరినట్లు తెలిపారు. వైసీపీలో చేరిన వారికి సముచితస్థానం కల్పిస్తానని చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి , ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఏపీ ఇరిగేషన్ డెవలప్మెంట్ అథారిటీ కార్పొరేషన్ చైర్మన్ కర్ర గిరిజా రెడ్డి, వైసీపీ రాష్ట్ర నాయకులు కర్ర హర్షవర్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ బివి నాగార్జున రెడ్డి, జడ్పిటిసి గుద్దేటి వెంకట లక్ష్మమ్మ, మండల ఉపాధ్యక్షులు షాజహాన్, పట్టణ సర్పంచ్ మెట్ల సరళ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణులు అభివృద్ధిని సాధించాలి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నాయి బ్రాహ్మణులు ఐక్యంగా నిలిచి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తొండు మల్ల పుల్లయ్య కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం ప్రముఖులను కమిషనర్ రమేష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సద్గురు రామమోహన్ స్వామి, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యులు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు, డైరెక్టర్ ప్రకాష్, ఉపాధ్యక్షులు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో అనుమతులు ఇవ్వరాదు

- ఆర్ఐకి వెంగళంపల్లె గ్రామస్తులు వినతి

ప్రజాశక్తి -ప్యాపిలి

మండలంలోని వెంగలాం పల్లె గ్రామ పరిధిలోని 371 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ఎవరికీ అనుమతులు ఇవ్వరాదని ఆ గ్రామస్తులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సుధాకర్ రెడ్డికి బుధవారం వినతి పత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతు 371 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో నిత్యం గ్రామ ప్రజలు పశువులు మేపుకోవడానికి, రైతులు పొలాలకు వెళ్ళుటకు అవసరమైన ప్రదేశమని, కావున ఎవరికీ అనుమతులు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో కోదండ రామయ్య, శంకర్, సుధాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాచేపల్లెకి చేరుకున్న ఉత్సవ పల్లకి

- పూజలు నిర్వహించిన శాసనసభ్యులు గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలేసుని ఉత్సవ పల్లకి బుధవారం బాచేపల్లె గ్రామం చేరుకుంది దీంతో గ్రామంలో తిరునాళ్ల వాతావరణం నెలకొంది. అహోబిలం పుణ్యక్షేత్రంలో మంగళవారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి పారుపేట ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటగా అహోబిలేసుని పారువేట ఉత్సవ పల్లకి బాచేపల్లి తండాలో పూజలు అందుకుని అక్కడి నుండి రాత్రి బాచేపల్లి గ్రామం చేరుకుంది. గ్రామ శివారులోకి జ్వాలా నరసింహ స్వామి, ప్రహ్లాద వరద స్వామి కొలువుదిరిన ఉత్సవ పల్లకి చేరుకోగానే గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వెళ్లి మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఊరేగింపుగా గ్రామంలోకి చేరుకున్న స్వామి పల్లకి బుధవారం వీధి వీధినా ఏర్పాటు చేసిన తెలుపుల వద్ద ఆశీనులై ప్రజల నుండి పూజలు అందుకున్నారు. ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి బాచేపల్లి గ్రామం చేరుకొని అహోబిశుని ఉత్సవ పల్లకిలో కొలువైన ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట ఓబులంపల్లి నాయకులు రామకృష్ణారెడ్డి , కసెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ పల్లకికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

వైసిపి అరాచక పాలన తుదముట్టించేందుకే పొత్తు

- జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్ బాబు

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్రంలో అరాచక పాలనను తుదముట్టించాలనే పట్టుదలతో పరిపాలన అనుభవం కలిగిన చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ పొత్తు పెట్టుకున్నారని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చింత సురేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం సున్నిపెంటలో జనసేన, టిడిపి ఆధ్వర్యంలో పోలేరమ్మ గుడి నుండి రింగ్ పార్కు, బస్టాండు, అంబేద్కర్ సెంటర్ మీదుగా రెడ్డి కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ సంకీర్ణ ప్రభుత్వం వస్తే యువతకు మంచి అవకాశాలు వచ్చే దిశగా ఆలోచిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో రాక్షస సైకో పాలన జరుగుతుందని అన్నారు. పవన్ గతంలో చెప్పుతో సమాధానం చెప్పారన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు రోడ్లపైకి వచ్చాయని, 9 సార్లు రాష్ట్రంలో కరెంటు బిల్లు పెంచిందని, సున్నిపెంటలో 100 పడకల ఆసుపత్రికి డాక్టర్లే కరువయ్యారని, 10 రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రానున్న ఎన్నికలతో వైసిపి బతుకు చీకటిమయం అవుతుందని, పేపరుకే పరిమితమైన సుండిపెంట పంచాయతీలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో శిల్పా భయపెడితే భయపడే పార్టీ తమది కాదన్నారు. రాష్ట్రంలో 25 మంది కౌలు రైతులకు డబ్బులు పంపిణీ చేసిన ఘనత పవన్‌కే దక్కిందన్నారు. జనసేన సత్తా ఏమిటో శ్రీశైలం నియోజకవర్గంలో శిల్పాకు గుర్తు చేస్తామన్నారు. అనంతతరం బండి ఆత్మకూరు, త్రిపురాంతకం, వెలుగోడు నుండి శాలీ బాష, విశ్వనాథ్, శ్రీరాములుతో పాటు పలువురు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు దేవిశెట్టి నాగ సాయి, కురువ చిన్న వెంకటేశ్వర్లు, సురేంద్ర, బెంజిమెన్, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చింతా సురేష్ బాబు

రజక సేవా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - బనగానపల్లె

నియోజకవర్గంలోని కోయిలకుంట్ల పట్టణంలో భారతీయ రజక జనసేవా సంక్షేమ సంఘం 2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి, పట్టణ ఉప సర్పంచ్ జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డిలు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రజకులు ఐకమత్యంగా అన్ని రంగాలలో రాణించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఎప్పుడూ లేనంత గుర్తింపు ఇస్తుందని తెలిపారు. వైసీపీ పాలనలోనే బీసీల అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ రజక జనసేవా సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆల్వ కొండ మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, బాల తిమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు నరసింహులు, సుధాకర్, నాగమయ్య, గోవిందు, రంగనాయకులు, మధు, ఘణ వెంకటరాముడు, నాగమద్దిలేటి, పెద్ద సుబ్బయ్య, బాలచౌడయ్య పాల్గొన్నారు.

వాయిద్య, క్షురకుల సమస్యలు పరిష్కరించాలి

చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

వాయిద్య, క్షురకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి నాలుగు రోడ్ల సర్కిల్ వరకు వాయిద్య, క్షవర కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంవి నగరంలోని శివాలయంలో తాలుకా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వాయిద్య, క్షవర కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గుర్తింపు కార్డు కల్గిన వాయిద్య, క్షవర కళాకారునికి రూ. 6000 ఫించన్ ఇవ్వాలని, ప్రతి కళాకారునికి ప్రభుత్వమే ఆ వృత్తులకు సంబందించిన పరికరాలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వమే వారికి 3 సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వారికి పట్టణాలలో కాలనీలు ఏర్పాటు చేయాలని, ప్రతి కళాకారులకు మండలాల్లో ప్రభుత్వమే కమిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, క్షవుర, వాయిద్య సీనియర్ కళాకారులు, వెంకటేశ్వర్లు, రుద్రవరం రాజు, బాల నరసింహులు, చింతకుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామాంజనేయులు

నియోజవకర్గ స్థాయి పోటీలకు వేంపెంట క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పాములపాడు : ఆడుదాం-ఆంధ్ర మండల స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో వేంపెంట గ్రామం జట్టు ప్రతిభ చాటి నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓ బాలాజీ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే పోటీలలో వెంపెంట జట్టు ఆడనున్నట్లు చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, సాయికృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్ పాల్గొన్నారు.

ఘనంగా పారువేట ఉత్సవం

ప్రజాశక్తి - కొత్తపల్లి : కొత్తపల్లిలో తాండవ మల్లేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నందీశ్వరుని పల్లకిలో కూర్చోబెట్టి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా పారువేట ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. అలాగే పారువేట గొర్రె ఉరుకుడు పందాలు చేపట్టగా కొత్తపల్లె గ్రామానికి చెందిన కల్లూరి చిన్న జమ్మన్న కుమారుడు శివ పట్టుకొని విజేతగా నిలిచాడు. అతనికి గ్రామ సర్పంచ్ బుర్రబోయిన లక్ష్మీదేవి బుర్రబోయిన మోహన్ యాదవ్ చేతుల మీదుగా 5 తులాల వెండి బహుమతిగా అందజేశారు.

21 వరకు సంక్రాంతి సెలవులు పొడిగింపు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : పాఠశాలలకు సంక్రాంతి సెలవులను మరో 3 రోజులు పొడిగించారు. ఈ మేరకు పాఠశాలల విద్యాశాఖ డైరెక్టరేట్ నుండి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 22న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 19న స్కూళ్లు పున: ప్రారంభం కావాల్సి ఉండగా తల్లిదండ్రులు, విద్యార్థుల విజ్ఞప్తితో మేరకు సెలవులు మరో 3 రోజులు పొడిగించారు.

కోటి సంతకాలతో నిరసన

ఆత్మకూరులో శవాసనం వేస్తూ అంగన్‌వాడీల నిరసన

జూపాడుబంగ్లాలో ఉరితాళ్లతో అంగన్‌వాడీల నిరసన

5వ పేజీ తరువాయి.. జగన్మోహన్ రెడ్డి అక్కచెల్లెళ్లు అంటూనే 37 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు స్పందించకుండా క్రిస్టమస్, సంక్రాంతి సంబరాలు చేసుకుంటున్నారని విమర్శించారు. కోట్లాది ప్రజాధనాన్ని వృధా చేస్తూ సెట్టింగ్‌లు వేసి తాడేపల్లి ప్యాలెస్‌లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని అన్నారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల న్యాయమైన పోరాటానికి స్పందించి చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు అంగన్వాడీ కార్యకర్తలు పోరాడాలని, సిపిఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య, నాయకులు డేవిడ్, రాజు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ప్రభుత్వం స్పందించి అంగనవాడిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి మంజుల, నాయకురాలు ప్రమీలమ్మ, వెంకటలక్ష్మి, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు శవాసనం వేస్తూ నిరసన తెలిపారు. సిఐటియు నాయకులు ఇస్మాయిల్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు సుధారాణి, లక్ష్మి, ప్రియాంక, రవణమ్మ, అరుణ, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు. సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు మద్దతు తెలియజేశారు. సమ్మె పట్ల ప్రభుత్వం స్పందించకుండా జీవోలను తీసుకొస్తూ భయాందోళనలకు గురి చేయడం తగదని పేర్కొన్నారు. **పాములపాడు :** పాములపాడులో అంగన్వాడీలు ఉరితాళ్లతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు శివలక్ష్మి, రవణమ్మ, శ్రీలత భాయ్, నాగమ్మద్దమ్మ, నాగమణి, టీచర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు. **రుద్రవరం :** రుద్రవరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మనోజ, బీబీ, తిరుపాలమ్మ, రాఘవేంద్రమ్మ, లలితమ్మ, రాజేశ్వరి, నాగలక్ష్మి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద 37వ రోజు అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమానికి అంగన్వాడి నాయకురాలు మదార్ బి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో శైలజ, లక్ష్మీ, వెంకటలక్ష్మి, నాగరత్నమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే జూపాడుబంగ్లా తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ఊరి తాళ్లు మెడకు వేసుకొని ప్రభుత్వంపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు వెంకటరమణమ్మ ప్రసన్న అధ్యక్షత వహించారు. వ్యకాసం జిల్లా నాయకులు ఎం కర్ణ, అంగన్వాడి వర్కర్స్ నాయకులు పద్మావతి మాట్లాడుతూ వేతనాలు పెంచే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. **బనగానపల్లె :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కోవెలకుంట్ల నాగరాజు, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్, బాల ఉసేని, సభ్యులు సుబ్బయ్య, రమేష్, వీరసేన తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు గేయాలు పాడి అంగన్వాడీల సమ్మెకు సంపూర్ణ మద్దతునిస్తున్నట్టు తెలిపారు. అనంతరం అంగన్వాడీలు ప్రభుత్వం ఇచ్చిన నోటీసులకు ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్లకు సంజాయిషీ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎల్లయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి రోజా రమణిలు మాట్లాడారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జెవి సుబ్బయ్య, అంగన్వాడి యూనియన్ సభ్యులు వరలక్ష్మి, మల్లేశ్వరి చంద్రకళ, తులసి, పద్మ, సుకన్య, సుమలత, శశికళ, సరస్వతి ,శారద ,సరోజ తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** వేతనాలు పెంచితే తప్ప సమ్మె విరమించబోమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.షేబారాణి, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.నరసింహుడు, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మాణిక్యం శెట్టి సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం, మండల అధ్యక్షులు పి.రామాంజనేయులు యుటిఎఫ్ జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్.బాబు అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల నిరవధిక సమ్మె 37వ రోజు డోన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట దీక్షా శిబిరంలో వారు మాట్లాడారు. యుటిఎఫ్, జన విజ్ఞాన వేదిక నాయకులు సంఘీభావం ప్రకటించారు. యుటిఎఫ్ నాయకులు గోపాల్, బొజ్జన్న, సంజీవరెడ్డి,జెవివి నాయకులు అబ్దుల్ లతీఫ్,రామమూర్తి, సర్వజ్ఞ మూర్తి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపి మాట్లాడారు.అనంతరం దీక్షా శిబిరం నుండి ర్యాలీగా వెళ్లి ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్లు పరమేశ్వరి, దేవకృపమ్మ, శకుంతలకు షోకాజ్ నోటీసులకు సమాధాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డోన్, బేతంచెర్ల, రంగాపురం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు సులోచన, రహమద్బి, సుమలత, నాగలక్ష్మి,గుల్జార్, వరలక్ష్మి, సుబ్బలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మీదేవి, జ్యోతి, మేరీ, అంజలి, రాజి, అనూష, వెంకటలక్ష్మి, రాధ,శోభ, సుహాసిని, సుభద్ర,నాగలక్ష్మి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

బనగానపల్లెలో మద్దతు తెలుపుతున్న పిఎన్ఎం నాయకులు

డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నందికోట్కూరు.

S.O.P. No. 2/2023.

శ్రీమతి బి.సువర్ణమ్మ.
W/o. లేట్. బి.నాగేశ్వరరావు,
H.No. 24-55A, ఏబియం పాలెం,
నందికొట్కూరు టౌన్, కర్నూలు జిల్లా,
ప్రస్తుతం నంద్యాల జిల్లా. ...అర్జీదారు

-VS-

NIL- ...ప్రతివాదులు

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియజేయడము ఏమనగా శ్రీమతి బి.సువర్ణమ్మ, W/o. లేట్. బి.నాగేశ్వరరావుగారు తన భర్తకు సంబంధించిన ఫుల్ షేర్ (Full share) ఫ్యామిలీ పెన్షన్ మరియు ఇతరత్రా ప్రయోజనాలను ప్రభుత్వం వారి నుంచి పొందుటకు Indian Succession Act, Section 372 ప్రకారం అర్జీదారు సక్సెషన్ సర్టిఫికెట్ కొరకు పై కనపరచిన కోర్టు నందు దావా వేసియున్నారు. కావున సదరు విషయంలో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్న ఎడల అట్టివారు, గౌరవ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, నందికొట్కూరు వారి ఎదుట తేది. 05/02/2024, ఉ. 10.30 గం॥లకు హాజరై వారి అభ్యంతరాలు, ఆక్షేపణలు గౌరవ కోర్టు వారి ముందు తెలుపగలరు. అట్లు కానిచో సదరు దావాపై పరోక్షంగా నిర్ణయించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం.

S.Daniel,
C. Jasmine,
అర్జీదారు తరపు న్యాయవాదులు, కర్నూలు.
Mob.No: 9160752247.